# మద్యం మత్తులో యువకుల మధ్య ఘర్షణ



మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ ప్రభాకర్



మృతుడు చంద్రశేఖర్(21) ఫైల్ ఫోటో

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
మాచర్ల పట్టణం కోడెల శివప్రసాద్ కాలనీకి చెందిన కొందరు యువకులు అతిగా మద్యం సేవించి, వారిలోవారు ఘర్షణపడి, యువకుడు దారణ హత్యకు గరైన సంఘటన మంగళవారం రాత్రి పట్టణ శివారులో జరిగింది. స్థానిక కోడెల శివప్రసాద్ కాలనీకి చెందిన తిరుమలగిరి చంద్రశేఖర్(21) లారీ డ్రైవర్గా పనిచేస్తుంటాడు. మంగళవారం రాత్రి కొందరి స్నేహితులతో కలసి మద్యం తాగేందుకు వెళ్లి, మద్యం మత్తులో అక్కడ జరిగిన ఘర్షణలో హత్యకు గురైయ్యాడు. చంద్రశేఖర్ తల వెనుక భాగంలో బండరాయితో మోది చంపినట్లుగా ఆనవాళ్లు వున్నాయి. మృతుని బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం రాత్రి 10 గంటల సమయంలో చంద్రశేఖర్ స్నేహితులు వచ్చి మద్యం తాగేందుకు తీసుకెళ్లారని, ఆరాత్రి ఇంటికి రాలేదని తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటల సమయంలో చంద్రశేఖర్ శ్రీశ్కెలం రోడ్డు పాత డాంబర్ ప్లాంట్ సమీపంలో మృతి చెందియున్నాడని కబురు అందిందని చెప్పారు. రాత్రి చంద్రశేఖర్తో కలసి మద్యం తాగిన వారిపైనే తమకు అనుమానం వుందని బంధువులు వెల్లదించారు. పట్టణ సిఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హంతకులను గుర్తించేందుకు విజయవాడ నుండి జాగిలాలను తెప్పించారు. అవి మృతదేహం ఉన్న ప్రదేశం, మద్యం సేవించిన ప్రదేశంలో తిరిగి సాగర్ రింగ్ రోడ్డు వరకు వచ్చి బ్రాందీషాపుల సమీపంలో నిలిచిపోయాయి. హంతకులు హత్య చేసిన అనంతరం తిరిగి మద్యం సేవించేందుకు ఆ ప్రాంతానికి వచ్చి వుంటారని పోలీసులు బావిస్తున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. గంట సమయం పాటు మృతుని బంధువులు మృతదేహాన్ని సంఘటనా స్థలం నుండి కదలనీయలేదు. హంతకులను వెంటనే పట్టుకోవాలంటూ డిమాండ్ చేశారు. అనంతరం మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు.

# ఖురాన్ షరీఫ్ గ్రంథాన్ని పూర్తిచేసిన... షేక్. ముబషిర్

**(లక్ష్యం ప్రతినిధి కారంపూడి)**
పట్టణంలోని మర్కస్ మజీద్ లో ముస్లిం సహోదరుల అందరి ఆధ్వర్యంలో మదరసా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం కొంతమంది విద్యార్థులు మదరసాలో చదువుకుంటున్నారు. బుధవారం మదర్సాలో షేక్. ముబాషిర్ (కొండమోడు) విద్యార్థి 3 సంవత్సరాల 8 నెలల 10 రోజుల సమయంలో ఖురాన్ షరీఫ్ గ్రంథాన్ని చూడకుండా చదవడం పూర్తి చేయడం జరిగినది. ఈ సందర్భంగా మౌలానా ఖలీల్ మాట్లాడుతూ మదరసాలోని ముబాషీర్ అనే విద్యార్థి ఖురాన్ షరీఫ్ గ్రంథాన్ని పూర్తిచేయడం చాలా సంతోషకరమైన విషయమని, ఈ మదరసాలో 5 గురు విద్యార్థులతో మొదలై ఇప్పుడు 40 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, పట్టణంలోని ముస్లిం సహోదరులు, పలు ప్రాంతాల ముస్లిం సహోదరులు సహాయంతో ఈ మదరసా నడుస్తుందని, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అంజుమాన్ కమిటీ ఆధ్వర్యంలో ఖురాన్ షరీఫ్ గ్రంథాన్ని పూర్తిచేసిన షేక్. ముబాషిర్ నీ దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ .బుడేసా, ఉపాధ్యక్షులు షేక్ మోదిన్ సా (ఇయ్యా) మాట్లాడుతూ మదరసా కోసం అంజుమన్ కమిటీ మదరసా విద్యార్థులకు



తోడుగా ఉంటామని తెలిపారు. ఖురాన్ షరీఫ్ గ్రంథాన్ని చూడకుండా చదవడం చాలా గొప్ప విషయమని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు, మదరసాకు మంచి పేరు తీసుకురావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అహ్మద్, షేక్. సాదిక్, షేక్.జానీ భాషా, రుస్తుందార్ సలీం, షేక్ జానీ (కంప్యూటర్), సైదా (సిపిఐ), షేక్. భాషు, హాఫీజ్ షాహిద్, షేక్. బుజ్జి, షేక్. జానీ (బీరువాలు), షేక్. జిలాని, షేక్. నసురుద్దీన్, షేక్. రసూల్ జానీ, తదితర అంజుమన్ కమిటీ సభ్యులు, ముస్లిం సహోదరులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వైజాగ్ లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర.

## - ఘన స్వాగతం పలికిన ఎస్సీ సంఘాల నాయకులు.

## ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్.

విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 10
కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర బుధవారం సాయంత్రం విశాఖపట్నం కి చేరుకుంది. స్థానిక ఎస్సీ సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం సరస్వతి పార్కు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ పరిరక్షణ మహా ర్యాలీ జరిగింది.ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ ప్రసంగించారు. దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య వాదులపై ఉందన్నారు. దళితుల హక్కులను కాపాడడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని పేర్కొన్నారు. సుప్రీం కోర్ట్ ఇచ్చింది ఆర్డర్ కాదని, డైరెక్షన్ ఇచ్చిందని, దాన్ని అడ్డం వేసుకుని దళితులను విభజించడం దుర్మార్గమని పేర్కొన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా వర్గీకరణ జరగలేదన్నారు. పక్కనే ఉన్న తమిళనాడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి స్టాలిన్ సుప్రీం కోర్టు ఆర్డర్ను పక్కన పెట్టారని, కానీ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రయోజనాల కొరకు వర్గీకరణ తెచ్చారన్నారు. ఉత్తర భారత దేశంలో ఎస్సీల్లో 90% మాదిగలు ఉన్నారని, దక్షిణ భారతదేశంలో




ఎస్సీల్లో, 90% మాలలో ఉన్నారని తెలిపారు. దళిత విభజన వల్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిందన్నారు. రాష్ట్ర విభజన లాగే దేశ విభజన కూడా జరిగే ప్రమాదం ఉందన్నారు. దేశ సమైక్యత, సమగ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రధాని మోడీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణను వెనక్కి తీసుకోవాలని సున్నితంగా సూచించారు. ఎస్సీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అశోక్ బాబు, దాసరి చెన్న కేశవులు ప్రసంగించారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్లు 20% పెంచాలన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ కేటగిరి వర్తింపజేయాలన్నారు. క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగిపోయిందన్నారు. అన్నదమ్ముల కలిసి ఉన్న దళితులను మాల మాదిగ పేరుతో విడగొట్టి, సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో అనగదొక్కే కుట్ర జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశోక్ బాబు, చెన్నకేశవులు, డాక్టర్ రాజేంద్ర, %ఎవితీ% అంబేద్కర్, సూర్యారావు, ప్రకాష్, శరత్ బాబు, %వీ%.నాగ మల్లీశ్వరి, గుంజా చింతయ్య, వెంకట్రావు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# చెంగిస్కాన్ పేటలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**యడ్లపాడుసెప్టెంబర్ 10(లక్ష్యం న్యూస్)**
మండల పరిధిలోని చెంగిస్ ఖాన్ పేట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్నాడు ఏరువాక కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ఎం. నగేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రత్తి పంటలో 30 రోజులప్పుడు, 60 రోజులప్పుడు ఒక బస్తా యూరియ, ఒక బస్తా ఎంఓపి పంటకు వేయాలని తెలియజేశారు. ప్రత్తిలో గులాబీ రంగు పురుగు ఉదృతి గుర్తించడం కొరకు ఎకరానికి 20 చొప్పున లింగాకర్షక బట్టలను పంట ఎత్తు మీద ఒక అడుగు పైన ఉండేటట్లుగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపినారు. వారంలో ఒకసారి 10% కన్నా ఎక్కువ గుడ్డిపూలు గాని కాయలు గాని ఉన్నట్లు తెలిసిన వెంటనే పురుగుమందులు పిచికారి చేసుకోవాలని తెలిపినారు. సింథటిక్ పైరిత్రాయుడు మందులను 100 రోజులు పైబడిన మొక్కలపై మాత్రమే వాడల ని తెలిపినారు. మిరప నారు నాటే ముందు దుక్కిలో 10 కిలోల వేప పిండి, కార్బోఫ్యురాన్ గుళికలతో కలిపి వేయటం వలన వేరుకొల్లు మరియు వేరే తెగులు నివారించవచ్చును. పంట మార్పిడి చేయటం వలన మిరపలో తామర పురుగుల ఉధృతిని మరియు నల్లి తీవ్రతను తగ్గించవచ్చును అని తెలిపినారు. శనగ పంట వేయదలచిన రైతులు దుక్కిని ఖాళీగా ఉంచకుండా జొన్న గాని సజ్జ పంట గాని వేయటం వలన భూమి సారవంతమై శనగ పంటకు అనుకూలంగా ఉండును మరియు రైతుకు అదనపు ఆదాయముగా చేకూరుతుంది.ఈ కార్యక్రమంలో రైతుల ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి ఏ హరి ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు తగినంత యూరియా లభ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపినారు. రైతులు ఎవరు యూరియా కొరకు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపినారు. పిఎసిఎస్, మన గ్రోమోర్ సెంటర్ లతోపాటు రైతు సేవ కేంద్రాల్లో ఎరువులను



లభ్యమయ్యేలాగా చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు సర్పంచ్ ఆంజనేయులు గ్రామ వ్యవసాయ సహాయకులు జోష్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు

# మీట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరక్టర్ కూరగంటి ప్రవీణకు మాతృ వియోగం



**పెనుగంచిప్రోలు మండలం : (లక్ష్యంన్యూస్):**
తోటచర్ల గ్రామం నందు నూతనంగా ఎన్నికైన మీట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరక్టర్ కూరగంటి ప్రవీణ తల్లి చింతల మేరీ సువర్ణ తిలకం ( రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు) సుదీర్ఘకాలం ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్దిన సువర్ణ తిలకం హెచ్ ఎమ్. కాలధర్మం చేశారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నేతలతో కలసి భౌతిక కాయాన్ని సందర్శించి ఆవిడ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.


# మంత్రి నారా లోకేష్ ను కలిసిన

## అల్లూరి సీతారామరాజు సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ యర్రబడి సురేష్



ఉపరాష్ట్ర పతి ఎన్నికలు ముగిసిన తర్వాత ఢిల్లీ పర్యటన ముగించుకొని రాష్ట్రానికి తిరిగి వచ్చిన యువగళ్ళం నాయకులు రాష్ట్ర ఐటీ %ు% విద్య శ్యాఖ మంత్రి(నారలోకేష్ గారిని గన్నవరం విమానాశ్రయం లొ మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన ఎన్టీఆర్ జిల్లా నాయకులు అల్లుసితారామరాజు సేవా సమితి ట్రస్ట్ చైర్మెన్ యర్రబడి సురేష్

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షునికి సన్మానం




నందిగామ మండలం : కొణతమాత్మకూరు గ్రామం నందు కొణతమాత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షునిగా ఎన్నికైన చెరుకూరి సాంబశివరావు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొని నూతన అధ్యక్షునికి దుస్సాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం గ్రామంలోని భక్తాంజనేయ ఏజెండ్ల కోటయ్య స్వామి వారిని దర్శించుకుని పూజా కార్యక్రమం నిర్వహించారు.

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రూరల్ ఎస్ఐ అనిల్కుమార్ దంపతులు.



**నాదెండ్ల సెప్టెంబర్10(లక్ష్యం న్యూస్)**
మండలం లోని గణపవరం గ్రామంలోని అయ్యప్ప స్వామి దేవస్థానములో అన్నదాన కార్యక్రమం మరియు ప్రత్యేక పూజలు బుధవారం నాడు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాలకు చిలకలూరిపేట రూరల్ ఎస్సై అనిల్ కుమార్,ఆయన సతీమణి అనంతలక్ష్మి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత,అన్నదాన కార్యక్రమంలో ఎస్ ఐ అనిల్ కుమార్ దంపతులు పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించి భోజనం చేసారు.ఈ సందర్భంగా ఎస్ ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, సమాజంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



9/9/2023 న చీకటి దినం ఆ రోజు విజనరీ డైనమిక్ లీడర్ చంద్రబాబు ని అక్రమంగా అరెస్ట్ చేసి జైల్ పెట్టిన రోజు అమెరికాలో నార్త్ కరోలినా రాష్ట్రం లో అక్కడి తెలుగు వారిని సమీకరించి నలుపు దుస్తులు ధరించి ధర్నాలు ర్యాలీ నిర్వహించుట జరిగిందిఈపురు నాగేశ్వరరావు చైర్మన్ డీవీర్ హెల్త్ సెంటర్

